

HAPPY BIRTHDAY
Madam
ప్రజాసేవయే పరమావధిగా భావిస్తూ..
ప్రజాసేవలో పునరంకితమౌతున్న
ఆంధ్రప్రదేశ్ కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రివర్యులు
శ్రీమతి విడదల రజిని గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీరు భవిష్యత్తులో
మరెన్నో ఉన్నత పదవులను
అధిరోహించాలని మనసారా
కోరుకుంటూ..
HAPPY BIRTHDAY
కాట్రగడ్డ మస్తాన్‌రావు
ZPTC, నాదెండ్ల
తలతోటి రాణి
MPP, నాదెండ్ల
మద్దూరి కోటిరెడ్డి
నాదెండ్ల మండల YSRCP అధ్యక్షులు
బందారు వీర వరప్రతాప్
మండల ఉపాధ్యక్షులు, సాతులూరు
మంగు ఏడుకొండలు
PACS అధ్యక్షులు, గణపవరం
కురుగుంట్ల వెంకటరెడ్డి
PACS అధ్యక్షులు, నాదెండ్ల
ప్రత్తి వెంకట్
YSRCP నాయకులు, సంకురాత్రిపాడు
అల్లడి రవికుమార్
సర్పంచ్, బుక్కాపురం
కోవెలమూడి సాంబయ్య
మాజీ సర్పంచ్, అప్పాపురం
సింగారెడ్డి కోటిరెడ్డి
PACS మాజీ అధ్యక్షులు, నాదెండ్ల
సింగారెడ్డి లక్ష్మి
సర్పంచ్, చిరుమామిళ్ళ
గొడుగునూరి రామిరెడ్డి
Ex.MPTC, చందవరం
చేరెడ్డి అంకిరెడ్డి
YSRCP నాయకులు, చందవరం
పేరం వీరాంజనేయరెడ్డి
YSRCP నాయకులు, చందవరం
చేరెడ్డి రాఘవరెడ్డి
YSRCP గ్రామ అధ్యక్షులు, చందవరం
గొంటు హనిమిరెడ్డి
YSRCP నాయకులు, చందవరం
గొంటు వెంకటరెడ్డి
YSRCP నాయకులు, చందవరం
తిరుమలరెడ్డి బూర్డురెడ్డి
మాజీ సర్పంచ్, జంగాలపల్లి
మేకల అంజనేయరెడ్డి
మాజీ సర్పంచ్, చిరుమామిళ్ళ
మేకల హనుమాయమ్మ
ఉప సర్పంచ్, చిరుమామిళ్ళ
గుర్రం ఉపేంద్ర
మాజీ సర్పంచ్, అమీన్‌సాహెబ్‌పాలెం
పెరుమాళ్ళపల్లి వెంకట్
సర్పంచ్, కనపర్రు
పర్వతనేని బ్రహ్మయ్య
YSRCP నాయకులు, ఎండుగుంపాలెం
సూరె సరస్వతి బుచ్చయ్య
(మాస్టారు)
MPTC సభ్యులు
గుంజి శ్రీనివాసరావు
YSRCP నాయకులు, కనపర్రు
గద్దె కోటేశ్వరరావు
YSRCP నాయకులు, సాతులూరు
ఉదతా వెంకటేశ్వరరావు
YSRCP నాయకులు, సాతులూరు
బత్తుల సీతారామిరెడ్డి
సర్పంచ్, జంగాలపల్లి
పచ్చవ సీతారామయ్య
MPTC, కనపర్రు
పచ్చవ కోటేశ్వరరావు
YSRCP నాయకులు, కనపర్రు
గాదె స్వేవారెడ్డి
ఉప సర్పంచ్, జంగాలపల్లి
జెట్టి బొల్లయ్య
PACS పాలకవర్గ సభ్యులు నాదెండ్ల
జెట్టి నాగమణి
సర్పంచ్, సంకురాత్రిపాడు
గుడికందుల యల్లారావు
MPTC, నాదెండ్ల
గొళ్ళమూడి కాశియ్య
సర్పంచ్, తూబాడు
గణపవరపు షేక్ మూసా
కో ఆప్షన్ సభ్యులు, నాదెండ్ల
పఠాన్ సుభాని
నాదెండ్ల సచివాలయ
కన్వీనర్ల అధ్యక్షులు
ముక్కపాటి శ్రీనివాసరావు
YSRCP నాయకులు, ఎండుగుంపాలెం
మేకతోటి జ్యోతి హనుమయ్య
మాజీ సర్పంచ్, చందవరం
మాలె వెంకటస్వామి
Ex. MPTC, కనపర్రు
పాటిబండ్ల రాజేశ్వరి
MPTC, సాతులూరు
దావల ఏసమ్మ
MPTC, నాదెండ్ల
దండా రాము
YSRCP నాయకులు, సాతులూరు
కుంబా అంకమ్మ
MPTC, నాదెండ్ల
గేరా సుహాసిని
MPTC, గొరిజవోలు
గొర్రెపాటి గృహలక్ష్మి
సర్పంచ్, గొరిజవోలు

ఆదర్శ పాలనకు చిరునామా

- పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు
- నాడు–నేడు వంటి పథకాలతో అభివృద్ధికి బాటలు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని


ప్రజలకు పథకాల వివరాలు వివరిస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్నారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని పదో వార్డు పరిధిలోని జాకీర్ హుస్సేన్ వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మంత్రి విడదల రజిని ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరు వివరిస్తూ, ఏ ఇంటికి ఏ పథకం ద్వారా లబ్ధి చేకూరిందో వివరిస్తూ కార్యక్రమం కొనసాగించారు. గడపగడపకూ కార్యక్రమాన్ని విచ్చేసిన మంత్రి విడదల రజినికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కులం, ప్రాంతం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ అందజేస్తున్నదని వివరించారు. సామాజిక తనిఖీల ద్వారా లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి వారికి ఆయా పథకాలను అందజేస్తున్నదని వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నేత జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు. వార్డు, గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి ఆస్కారం లేని విధంగా పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించటమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

సంక్షేమ పథకాల ద్వారా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఎంతో భరోసా కల్పిస్తున్నదని వెల్లడించారు. మరోవైపు నాడు–నేడు వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా ప్రభుత్వానికి అండగా ఉన్నారని చెప్పేందుకు కార్యక్రమానికి లభిస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వైఎస్సార్ సీపీ నాయకులు సయ్యద్ బషీర్ మేస్త్రి, వలి, పఠాన్ మస్తాన్‌వలి, సీట్ల బాష, సైదా, సమద్, ఖాజావలి, కాలేషా, జాన్‌వలి, సలీమా, బాజీ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన

నూజెండ్ల: వినుకొండ రూరల్ మండలం పెద కంచర్ల గ్రామంలో రజక కాలనీ టీడీపీకి చెందిన 50 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున సమక్షంలో వైఎస్సార్ సీపీలో శుక్రవారం చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వెల్లడించారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఇచ్చి అన్ని విధాలా అండదండలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మి రాజా, మండల కన్వీనర్ చెన్నయ్య, మాజీ ఎంపీపీ తులసి రామచంద్రారెడ్డితోపాటు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

వినుకొండ టౌన్: తమ పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు వినుకొండ రూరల్ చీకటీగలపాలెం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి. విజయలక్ష్మి శుక్రవారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7వ తరగతిలో నాలుగుసీట్లు, 8వ తరగతిలో ఒక సీటు, 9వ తరగతిలో నాలుగు సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు. నోటిఫికేషన్, రాత పరీక్ష, రోస్టర్ ఆధారంగా మిగులు సీట్లను భర్తీ చేయబడతాయన్నారు. అర్హత గల విద్యార్థులు పాఠశాలలో దరఖాస్తు చేసుకొని, ఈ నెల 30వ తేదీన పాఠశాల ఆవరణలో జరిగే పరీక్షకు హాజరు కావాలన్నారు.

జాతీ సమైక్యత కోసం ముఖర్జీ పోరాడారు

నరసరావుపేట: జాతీ సమైక్యతకోసం పోరాడిన మహావ్యక్తి శ్యామ్‌ప్రసాదు ముఖర్జీ అని బీజేపీ నాయకులు కీర్తించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో భారతీయ జనతాపార్టీ పూర్వ రూపమైన జనసంఘ్ సంస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 70వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి రంగిశెట్టి రామకృష్ణ, ఎస్‌సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇత్తడి కిరణ్, పట్టణ అధ్యక్షుడు శ్రీ వీరమళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు వలన ప్రజాశ్రేయస్సుకు భంగం వాటిల్లితే సొంత ప్రభుత్వాన్నే ప్రశ్నించారన్నారు. కాశ్మీర్ అంశంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి విధానాలను మార్చుకోవాలని సూచిస్తూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని తీవ్ర ప్రయత్నం చేశారన్నారు. దేశంలోని అన్నీ ప్రాంతాలను సమాన దృష్టితో చూడాలని ప్రజల హక్కులు వారి జీవన విధానం దేశమంతా ఒకే విధంగా ఉండాలని ఆకాంక్షించారన్నారు. సీనియర్ నాయకులు కాకుమాను వెంకట కోటేశ్వరరావు, పట్టణ కోశాధికారి కోట వెంకట కేశవ సత్యనారాయణ, సత్తెనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



మంత్రి రజినికి జన్మదిన శుభాకాంక్షలు


కేక్ కట్ చేస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని జన్మదినాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకుడు విడదల గోపీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మంత్రి రజిని పార్టీ నాయకులతో కలసి కట్ చేశారు. ఆమెకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

చిలకలూరిపేటటౌన్: వర్షకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్రరత్నాకర్ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని మద్దినగర్ ప్రాంత సచివాలయం సందర్శించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. దోమకాటు వల్ల మలేరియా, డెంగీ, చికిన్ గున్యా, బోధకాలు, మెదడువాపు వ్యాధులు వస్తాయన్నారు. ప్రజలు దోమలు నివారణకు చర్యలు తీసు కోవాలని సూచించారు.నీరు నిల్వ ఉండకుండా కూలర్లు శుభ్రం చేసుకోవాలని, టైర్లు, కొబ్బరి బొండాల్లో నీరు ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్‌సీహెచ్ నారాయణ, చలమారెడ్డి, శివయ్య, జిలాని పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమం


మాట్లాడుతున్న ప్రభాకర్

వినుకొండ(నూజెండ్ల): రూరల్ పరిధిలోని ఏనుగు పాలెం పీహెచ్‌సీలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, వలంటీర్స్‌కు కుష్ఠు వ్యాధిపై అవగాహన, నిర్ధారణపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ పి. ప్రభాకర్ మాట్లాడుతూ లెప్రసీ మైకో బ్యాక్టీరియా లేప్రె అను సూక్ష్మ క్రిమి వలన వ్యాధి వస్తుందని, ఈ నెల 26వ నుంచి వచ్చే నెల 16వ తారీకు వరకు జరుగు కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- ప్రతి పేదవాడికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రిదే
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- అరుంధతి కాలనీ, బ్రహ్మనాయుడు కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం


సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

వినుకొండ(నూజెండ్ల): అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. మండల పరిధిలో బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలోని అరుంధతికాలనీ, బ్రహ్మనాయుడు కాలనీలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ మారుమూల గ్రామాల్లో సైతం సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమకే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయం అనే నూతన వ్యవస్థను ఏర్పాటు చేసి ఇంటింటికీ ప్రభుత్వ ఫలాలను అందిస్తున్నట్లు చెప్పారు. వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి అన్ని రకాల సేవలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పంచాయతీల్లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అలాగే పేద వారికి కూడా ఉన్నత చదువులు అందుబాటులోకి తీసుకురావాలని జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలను ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను ప్రవేశపెట్టి దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

జగనన్న సాయంతోనే...

ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని శక్తివంచన లేకుండా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. వినుకొండలో వంద పడకల ఆసుపత్రి, బాలికల పాఠశాలకు అదనపు తరగతి గదులు, అర్బన్ హెల్త్ సెంటర్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ప్రతిపక్ష నాయకులు అభివృద్ధి పనులు చేయకపోగా తాము చేస్తున్న పనులకు కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆపలేరని చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు చెన్నయ్య, ఎంపీపీ జయశ్రీ వెంకట్రామి రెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, తహసీల్దార్ కిరణ్ కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి


పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, విడదల లక్ష్మీనారాయణ

చిలకలూరిపేట: పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్య విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని జన్మదినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో పట్టణంలోని మదర్‌థెరిస్సా కాలనీలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం, దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల నిర్వహణలో భాగంగా కార్మికులు నిత్యం వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. మొత్తం 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు తోట రామచంద్ర ప్రసాద్, యాదల సుజాత, మొహమ్మద్ జిలాని, బి.బాలకోటినాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

బొల్లాపల్లి: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్లో 7,8,9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ వి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలని, 28న మోడల్ స్కూల్లో రాతపరీక్ష ఉంటుందని చెప్పారు. రోస్టర్ పద్ధతి ద్వారా సీట్లు భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు.

క్విజ్ పోటీలకు మేళ్లవాగు విద్యార్థులు

బొల్లాపల్లి: ఆంధ్రబ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆల్ ఇండియా క్విజ్ పోటీలకు మండలంలోని మేళ్లవాగు జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఇరువురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. హైస్కూల్‌కు చెందిన ఎం.సాగర్‌తేజ (10వ తరగతి), సీహెచ్. వెంకటనాగత్రినేష్ (9వ తరగతి) విద్యార్థులు జిల్లాస్థాయిలో పోటీలకు హాజరవనున్నారు. ఆంధ్రబ్యాంక్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో క్విజ్ పోటీలు ఉంటాయని ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నరసరావుపేట: పట్టణంలోని 26, 27, 28 వార్డుల్లో శనివారం ఉదయం 9.30గంటలకు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలియ చేశాయి. కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, కన్వీనర్లు, గృహ సారథులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆర్బీకేల్లో కంది విత్తనాలు

శావల్యాపురం: జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా మండలంలోని అన్నీ రైతుభరోసా కేంద్రాల్లో పంట పొలాల్లో గట్లపై సాగు చేసుకోవడానికి కంది పంట చిరుసంచులు అందుబాటలో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు తెలిపారు. శుక్రవారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో ఏవో మాట్లాడుతూ శావల్యాపురం మండలానికి 8 క్వింటాలు కంది విత్తనాలు వచ్చాయని ఒక్కో రైతుకు కేజీ చొప్పున మంజూరు చేస్తామన్నారు.

నేడు శావల్యాపురం మండల సమావేశం

శావల్యాపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరవుతారన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చిలకలూరిపేటటౌన్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం పెదనందిపాడు మండలం పాలపర్తి గ్రామానికి చెందిన కర్రా నితీష్ కుమార్ (23) పెయింటర్‌గా పనిచేస్తాడు. అయితే ఈ నెల 21వ తేదీ ద్విచక్ర వాహనంపై పట్టణానికి వస్తుండగా మండలంలోని దండమూడి గ్రామం సమీపంలో మరోక ద్విచక్రవాహనం నితీష్ వాహనాన్ని అధిగమించే క్రమంలో ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నితీష్‌ను పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కాటూరు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతిని తండ్రి మైఖెల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్‌పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

నూజెండ్ల: దుస్తులు ఆరబెడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు ఇనుప తీగకు విద్యుత్ సరఫరా అయి మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని వితంరాజుపల్లి గ్రామానికి చెందిన చంద్రపాటి మీరమ్మ (47) దుస్తులు ఆరేస్తుండగా తీగ ద్వారా విద్యుదాఘాతమై అక్కడికక్కడే మృతిచెందింది. రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం హెచ్చు

బొల్లాపల్లి: మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీటీఎన్ఎఫ్‌ఏ బి. అప్పలరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతమవుతుందని, ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చని, పండించిన పంటతో ఆహారం తినడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలిపారు. భూసారం పెరగడానికి సాగుకు ముందు పచ్చిరొట్టె ఎరువులు ఉపయోగించాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువు తయారీకి 30 రకాల విత్తనాలతో కూడిన కిట్టును రైతులకు అందజేశామన్నారు. ఖరీఫ్‌లో పంట సాగుకు 45 రోజుల ముందుగా ఈ కిట్టును విత్తడం వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ఆకుకూరలు పశువుల మేతగా, అనంతరం భూమిలో కలియదున్నడంలో ఎరువుగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. రైతుల్లో ప్రకృతి వ్యవసాయంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ మేనేజర్ నేచురల్ ఫామింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



















మార్కెట్లోకి హోండా షైన్ 100 సీసీ

నరసరావుపేట: ద్విచక్ర వాహనదారులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న హోండా 100 సీసీ మోటార్‌సైకిల్ షైన్100 వాహనం మార్కెట్‌లోకి వచ్చేసింది. స్థానిక సంతోష్ హోండా షోరూమ్‌లో గురువారం సాయంత్రం వేడుకగా నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ జోన్ హోండా సేల్స్ మేనేజర్ శరత్ ఉండ్రే కలిసి సంస్థ అధినేత చుక్కపల్లి జగన్‌మోహన్‌రావు మొదటి వాహనాన్ని వినియోగదారుడు పాలడుగు శ్రీనివాసరావుకు అందజేశారు. ఏపీ ఏరియా సేల్స్ మేనేజర్ మంజునాథ్ మాట్లాడుతూ షైన్ 100 వాహనం మారుతున్న వినియోగదార్ల అవసరాలకు అనుగుణంగా అధిక మైలేజ్, తక్కువ నిర్వహణ ఖర్చుతో పరిమితమైన సర్వీసులతో తీసుకొచ్చారన్నారు. భారత్ స్టేజ్-6 ప్రమాణాలకు అనుగుణంగా ఓబీడీ2 టెక్నాలజీతో ఇథనాల్ మిశ్రమంతో కూడిన పెట్రోలు ఇంధనంతో సమర్థవంతంగా పని చేస్తుందన్నారు.

సర్వీసు మేనేజర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఈ వాహనం మూడేళ్ల వారంటీతో పాటుగా ఐదేళ్లు, ఆరేళ్ల వారంటీతో కూడా లభిస్తుందని, వినియోగదారులు ఈ మేరకు ఎంపిక చేసుకోవచ్చన్నారు. జనరల్ మేనేజర్ ఏవీ సుబ్బారెడ్డి, ఎల్ అండ్ టీ ఫైనాన్స్ లిమిటెడ్ బిజినెస్ హెడ్ కృష్ణన్ గోవిందన్ పాల్గొన్నారు.



షోరూంలో హోండాషైన్ వాహనాన్ని వినియోగదారుడికి అందజేస్తున్న కంపెనీ, షోరూమ్ ప్రతినిధులు

అమ్మవారికి సారె సమర్పణ



నరసరావుపేట ఈస్ట్: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గీతా మందిరం సమీపంలోని శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి మహిళలు శుక్రవారం సారె సమర్పించారు. పసుపు కుంకుమలు, చీరెలు, గాజులు, 58 రకాల మధుర పదార్థాలతో అమ్మవారి వద్దకు ఊరేగింపుగా వచ్చి ఆషాఢ సారె అందించారు. కార్యక్రమంలో విజయవాడ దుర్గ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు నిడమానూరి కళ్యాణి సురేంద్ర, శ్రీవాసవి మిత్ర మండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు దంపతులు, ఆధ్యాత్మిక తరంగణి ప్రతినిధి జల్లి శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో భారీ వర్షాలు

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాలలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం ఉదయానికి 13.2 ఎం.ఎం. వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఆకాశం మేఘావృతమై అప్పుడప్పుడు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వర్షం తెరపిస్తే పొలాలు దుక్కులు దునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనా ఈ వర్షాలు అన్ని వర్గాల ప్రజలకు గ్రీష్మతాపం నుండి పూర్తి ఉపశమనాన్ని ఇచ్చాయి.

ఒప్పంద అధ్యాపకుల సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి వినతి

నరసరావుపేట: స్థానిక జేఎన్‌టీయూ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే న్యాయం జరిగేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ మేరకు కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు పోట్ల మణికంఠ మాట్లాడుతూ తాము చాలీచాలని జీతాల తో ఆర్థికపరమైన ఇబ్బందులతో జీవితాలను గడుపుతున్నామన్నారు. విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఇతర ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు కంటే ఎక్కువ అర్హత ఉన్నప్పటికీ మాకు అతి తక్కువ వేతనం వస్తోందన్నారు. కావున తమకు యూజీసీ స్కేల్ ప్రకారం కనీస వేతనం ఇచ్చేలా సిఫార్సు చేయాలని ఎమ్మెల్యేను కోరామన్నారు. అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ రాకేష్, వి.హరికృష్ణ, ఉపాధ్యక్షుడు కె.చైతన్య, సాయిప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

ఆనర్స్ డిగ్రీతో బహుళ ప్రయోజనం

చిలకలూరిపేట: ఆనర్స్ డిగ్రీతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని డీఆర్ఎన్ ఎస్‌సీవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత చెప్పారు. జాతీయ విద్యావిధానంలో భాగంగా నాలుగు సంవత్సరాల ఆనర్స్ డిగ్రీపై కళాశాలలోని సెమినార్ హాలులో అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల ఆనర్స్ డిగ్రీ ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ విధానంలో మొదటి సంవత్సరం పూర్తయిన విద్యార్థికి సర్టిఫికెట్ ఇస్తామని, రెండో సంవత్సరం పూర్తయిన తర్వాత డిప్లమో సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మూడో సంవత్సరం పూర్తయిన వారికి డిగ్రీ సర్టిఫికెట్, నాలుగో సంవత్సరం విజయవంతంగా పూర్తి అయిన తర్వాత ఆనర్స్ డిగ్రీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విద్యావిధానంలో బహుళ పాఠ్యాంశాలను తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి కొత్త విద్యా విధానంలో తనకు నచ్చినటువంటి సబ్జెక్ట్‌ను ఎంచుకుని అందులో ప్రావీణ్యత సంపాదించవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయప్రకాష్, ఏవో వెంకన్నరావు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బైరా సుజాత













జగనన్న సురక్షతో ఇళ్లవద్దకే పత్రాలు


శావల్యాపురంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న అధికారులు


నాదెండ్లలో కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎంపీపీ రాణి, అధికారులు

నాదెండ్ల: జగనన్న సురక్ష పథకం ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు, సిబ్బంది వీక్షించారు. ఎంపీపీ తలతోటి రాణి, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంఈవోలు ఆంజనేయులు, కృష్ణారెడ్డి, ఏపీఎం భరత్, ఏఈలు పాల్గొన్నారు. శుక్రవారం నుంచి వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బందితో కలిసి వారి పరిధిలోని గృహాలను సందర్శించి వారికి అవసరమైన అత్యంత అవసరమైన సేవా పత్రాలు ఎలాంటి రుసుము లేకుండా ఇచ్చేందుకు నెలాఖరు వరకూ తిరగాల్సి ఉంటుంది. జులై 1 నుంచి చివరి వరకూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి, గ్రామ సభల ద్వారా వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకోనున్నారు.

సమన్వయంతో పరిష్కరిద్దాం

యడ్లపాడు: ప్రజా సమస్యలకు 100 శాతం సంతృప్తి స్థాయిలో పరిష్కారం అందించడంతో పాటు అర్హులైన ప్రతీ లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని మండలంలో అధికారులు, ప్రజలు విజయవంతం చేయాలని ఎంపీడీవో వై.హనుమా రెడ్డి కోరారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో హనుమారెడ్డి మండలం పరిధిలో కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన వివరాలు, షెడ్యూల్‌ను మీడియాకు విడుదల చేశారు. జులై 1 నుంచి జులై 26వ తేదీ వరకు యడ్లపాడు మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు, అలాగే అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివారికి ఇదో గొప్ప అవకాశం అన్నారు. కార్యక్రమంలో మొదటి టీంగా ఎంపీడీవో వై.హనుమారెడ్డి, ఏవో కేఎస్‌టీ సాయి శ్రీనివాస్, డీటీ ఎస్ శ్యామలత, రెండో టీంగా తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు, ఆర్ఐ ఎం చక్రవర్తి, ఈవోపీఆర్డీ బి.వరూధిని మండలం పరిధిలోని 12 గ్రామ సచివాలయాల్లో పాల్గొంటారని వివరించారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పులిచింతల ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టరు కందుల శ్రీరాములు కోరారు. శుక్రవారం మండలంలోని కనమర్లపూడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సదస్సులో డిప్యూటీ కలెక్టరు మాట్లాడుతూ జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా వచ్చే నెలఖరు వరకు అన్నీ గ్రామ సచివాలయాల్లో జరుగుతాయన్నారు. సదస్సులో సర్పంచ్ తన్నీరు భారతి, ఎంపీటీసీ సభ్యురాలు మరియమ్మ, డీఎల్‌డీవో పి.వెంకటరెడ్డి,ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, మండల వైఎస్సార్ సీపీ కోఆర్డినేటరు బోడెపూడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ తన్నీరు అంకారావు, పంచాయతీ కార్యదర్శి దారివేముల రవీంద్రబాబు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

శావల్యాపురం: జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సారథ్యంలో విజయవంతం చేయాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య కోరారు. నేటి నుంచి జగనన్న పథకానికి సంబంధించి ప్రభుత్వ యాప్‌లో వలంటీర్లు ఇంటింటి సర్వే చేసి అర్హత కలిగిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలతో పాటు ఏడు రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.

1 నుంచి రొంపిచర్లలో ..

రొంపిచర్ల: మండలంలో 1 నుంచి 22 వరకు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎండీఓ కె.మ్యాథ్యూబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో గల అర్హులైన లబ్ధిదారులకు నూరు శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. మండలంలో రెండు టీంలుగా అధికారులు గ్రామాలలో పర్యటించటం జరుగుతుందనీ, టీం-1కు తహసీల్దార్ జి.అంకారావు, ఈవోపీఆర్డీ కె.విజయరాము టీం-2 కు తాను, డిప్యూటీ తహసీల్దార్ పి. బాల వెంకటేష్ ప్రాతినిథ్యం వహిస్తామన్నారు.

ఉచితంగా 11 రకాల సేవలు

బొల్లాపల్లి: జగనన్న సురక్ష ద్వారా ఉచిత సర్వీసులో 11 రకాల సేవలు ఉచితంగా పొందవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్ జిలానీ బాషా వెల్లడించారు. మండలంలోని నాయుడు పాలెం, వడ్డెంగుంట, పేరూరుపాడు, మూగచింతలపాలెం , బొల్లాపల్లి సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. మండలంలో రెండు టీంలు ఏర్పాటు చేయడమైందని, జూలై 4 నుంచి ఆయా సచివాలయాల పరిధిలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు, 11 రకాలకు చెందిన ధ్రువీకరణ పత్రాలు ప్రత్యేక క్యాంపుల ద్వారా అందచేస్తారన్నారు. 11 రకాల సేవలను ఉచితంగా పొందవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీవో తెలిపారు.

విద్యార్థులందరికీ పథకాలు అందాలి

ఎంఈవో కేపీ బాబురెడ్డి


మాట్లాడుతున్న ఎంఈవోలు

రొంపిచర్ల: పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న అన్ని పథకాలను అందజేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంఈవో కేపీ బాబురెడ్డి అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఎంఈవో-2 డి. బ్రహ్మేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్నా విద్యా కానుకలు, పుస్తకాల పంపిణీ తదితర కార్యక్రమాలన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. పాఠశాలల వారీగా విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి. బ్రహ్మేశ్వరరావుతో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్‌లతో ఇష్టాగోష్టిగా పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్పీలు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

కొత్తనెల్లూరులో చోరీ

ఈపూరు: మండల పరిధిలోని కొత్తనెల్లూరు గ్రామంలో భారీ చోరి జరిగింది. గ్రామానికి చెందిన గుంటూరు పెదవెంకటేశ్వర్లు నివాసంలో 320 గ్రాముల బంగారం చోరి జరిగినట్లు బాధితుడు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కుటుంబ సభ్యులతో బెంగుళూరు వెళ్లగా నివాసంలో చోరీ జరిగిందని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించి కేసు దర్యాప్తు చేపట్టారు. చోరీ సొత్తు విలువ రూ. 20 లక్షలు ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

కుష్ఠు వ్యాధిగ్రస్తులపై వివక్ష తగదు

రాజుపాలెం: కుష్ఠువ్యాధిని గుర్తించాలని డాక్టర్ కృష్ణకుమార్ సూచించారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్ఠు నివారణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయ న మాట్లాడుతూ ఈనెల 26 నుంచి జూలై 16వ తేదీ వరకు గ్రామ వలంటీర్లు ఇంటింటికి వెళ్లి అనుమానమైన మచ్చలు ఉంటే పరీక్షలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో బీపీఎంఓ పాపారావు, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రత్తి జీవన్‌రావు, ఉషారాణి, గంగాధర్, గౌరీ పాల్గొన్నారు.

వైద్యశాలలో సమస్యల పరిష్కారానికి వినతి

సత్తెనపల్లి: పట్టణంలోని ఏరియా వైద్యశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ కోరారు. శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కలసి వినతి పత్రం అందించాడు. వైద్యశాలలో నేత్ర వైద్య సేవలకు సంబంధించిన పరికరాలకు సుమారు రూ.5 లక్షలు అవసరం కాగా వాటిని సీఎస్ఆర్ఎం ఫండ్స్ కింద కొనుగోలు చేయాలని డీసీహెచ్‌ను ఆదేశించారని చెప్పారు. అలాగే వైద్యశాల వంద పడకలు అయినప్పటికీ శానిటరీ, సెక్యూరిటీ విభాగాలు 50 పడకల వైద్యశాలకు ఉన్న సౌకర్యాలు మాత్రమే ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా జీఓ ప్రకారం మరో వారం రోజుల్లో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.

పల్లెసృజన ఆధ్వర్యంలో శోభాయాత్ర

ఈపూరు: మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో పల్లె సృజన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిన్న శోభాయాత్ర- జ్ఞాన యాత్రను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పోగుల గణేశం, అంజి, కృష్ణలు మాట్లాడు తూ మారుమూల ప్రాంతాల్లో, కొండల్లో, అడవుల్లో నివసించే ప్రజలలోని జ్ఞానాన్ని గుర్తించి వెలికి తీసేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ప్రయోగాత్మక రైతులు, స్త్రీలు, పిల్లలను, జ్ఞాన వృద్ధులను, వైద్యులను సత్కరించడం జరుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజల జీవన స్థితిగతులను తెలుసుకోవడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

శావల్యాపురం: యువత చెడు వ్యసరాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై గల్లా రవికృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని విద్యార్థులకు డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై గల్లా రవికృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు మంచి అలవాట్లు కలిగియుండి క్రమశిక్షణ కూడిన గుణాత్మక విద్యనభ్యసించాలన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, హాషిష్, కొకైన్, హెరాయిన్ మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వినియోగం, అమ్మటం, నేరాలను ప్రోత్సహించటం చట్టారీత్యా నేరమని అటువంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. డ్రగ్స్ వినియోగించే వారి గురించి ఫిర్యాదు చేస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొడ్డుపాటి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుండీ కానుకల ఆదాయం రూ.3.86 లక్షలు

రాజుపాలెం: మండలంలో దేవరంపాడు కొండపై ఉన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీ కానుకలు శుక్రవారం లెక్కించారు. మూడు నెలలకు గాను రూ.3,86,193 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి గుర్రం శ్రీనివాసరావు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవస్థానం కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, సత్తెనపల్లి డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి.లీలావతి, సర్పంచి ప్రత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీత పాల్గొన్నారు.









